నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,27 ఏప్రిల్ 2024

జల్లేరు వాగులో స్నానానికి దిగి ముగ్గురు మృతి

సరదా కోసం వెళితే ప్రాణాలే పోయాయి

జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్: సరదాగా స్నానానికి దిగిన ముగ్గురు మృతి చెందిన ఘటన ఏలూరు జిల్లా లోని జంగారెడ్డిగూడెం మండలం జల్లెరులో శుక్రవారం జరిగింది.

ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం అశ్వరావుపేట మండలం ఊట్లపల్లి, జీలుగుమిల్లి మండలం దిబ్బగూడెం చెందిన రెండు కుటుంబాలకు చెందిన ఐదుగురు జల్లేరు వాగు వద్దకు విహారయాత్రకు వచ్చారు. అయితే అందులో ఇద్దరు మహిళలు ఒక బాలుడు వాగులో స్నానానికి దిగి గల్లంతై ఈతరాక ముగ్గురు మృతి చెందారు. మృతులు రేష్మ(24), మొహిషాద్ (23), హసద్(14) గా పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో సర్వత్రా విషాదం నెలకొంది. సరదాగా స్నానానికి దిగి ప్రాణాలు కోల్పోయారని వారి కుటుంబ సభ్యులు రోధి స్తున్నారు.

ఏలూరు ఎంపీకి 4,ఏడు అసెంబ్లీ స్థానాలకు

97 నామినేషన్లు ఓకే

ఏలూరు,మేజర్న్యూస్ : ఏలూరు పార్లమెంటు నియోజక వర్గానికి దాఖలైన నామినేషన్లను జిల్లాకలెక్టర్,జిల్లాఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ సిబ్బందితో పరిశీలించారు. ఏలూరు పార్లమెంట్ నియోజక వర్గానికి 17 మందిఅభ్యర్థులు నామినేషన్లుదాఖలుచేయగా, వాటిలో4నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. 3నామినేషన్లువాలిడ్నామినేషన్లుగా గుర్తించారు. అదేవిధంగా జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజక వర్గంలకు 123 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 26 తిరస్కరణకు గురయ్యాయి.

మిగిలిన 97 నామినేషన్లు వాలిడ్ నామినేషన్గా గుర్తించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు కృష్ణ కాంత్ పాఠక్ పాల్గొన్నారు.

జగన్‌ని మరో సారి సీఎంని చేద్దాం : ఆళ్లనాని

ఏలూరు,మేజర్న్యూస్: ఇచ్చిన హామీలు నెరవేర్చి,అవినీతి లేని సంక్షేమ పాలన అందించిన జగన్ మోహన్ రెడ్డిని మరొక సారి సి. ఎమ్. ని చేద్దామని , మోసపూరిత హామీల చంద్రబాబు కూటమిని తరిమి కొట్టాలని,మాజీ ఉప ముఖ్య మంత్రి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని పిలుపునిచ్చారు. శుక్రవారం 37, 38 డివిజన్ల లో ఆళ్ల నాని ఎన్నికల ప్రచారంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూల జల్లులు, మంగళ హరతులతోఅపూర్వస్వాగతం పలికారు .కార్పొరేటర్ తోటహిమ మాధురి, తోలేటి వెంకట అన్నపూర్ణ నాయకత్వంలో సుబ్బమ్మదేవిస్కూల్వద్దనుండి ప్రారంభ మైన ఈఎన్నికల పాదయాత్రలోఆళ్ల నానికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మ రథం పట్టారు. ఈ సందర్భంగా ఆళ్ల నాని మాట్లాడుతూ ఇంటి వద్దకే సంక్షేమ పాలన అందించిన జగన్ మోహన్ రెడ్డికి అండగా భారీ మెజారిటీతో ఎమ్.ఎల్.ఏ.ఎమ్.పి. అభ్యర్థులను గెలిపించాలని, ఆళ్లనాని ఇంటింటికి తిరిగి, రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకి వేసి భారీ మెజారిటీ తో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను ఆళ్ల నాని కోరారు.

కాంగ్రెస్ అధికారంలో కొస్తే

రాష్ట్రానికి ప్రత్యేక హోదా

పేదలకు రూ.5 లక్షల వ్యయంతో 40 లక్షల ఇళ్ల నిర్మాణం
మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు
జగన్ పాలనలో అభివృద్ధి శూన్యం
పోలవరం ప్రాజెక్ట్ పూర్తికి ప్రాధాన్యత
గోపన్నపాలెం రోడ్ షోలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల

పెదవేగి,మేజర్న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఏలూరు జిల్లాలోని దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి రోడ్ షో చేసి బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగాషర్మిలమాట్లాడుతూ జగన్ వల్ల రాష్ట్రం అధోగతి పాలు అయిందని,దేశంలోఅభివృద్ధి కుంటుపడిన రాష్ట్రంగా మారిందని, దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఎక్కడ అభివృద్ధి కనిపించడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే రాజన్న రాజ్యం తీసుకు వస్తానని ఆమెఅన్నారు.జగన్మోహన్ రెడ్డి పాలనలో ఐదు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువతకు 26వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎన్నికలు రెండు నెలలు ఉన్న సమయంలో 6000 ఉద్యోగాలు ఇవ్వడానికి నోటిఫికేషన్ఇచ్చి యువతను మోసం చేశారని ఆమె అన్నారు. సంపూర్ణ మద్యపానం అమలు చేస్తామని చెప్పిన వైసిపి ప్రభుత్వం ప్రజలను మోసం చేసి తామే ప్రపంచంలోఎక్కడా లేని బ్రాండ్లను తయారు చేసి కల్తీ మద్యంతో పేద ప్రజల ఆరోగ్యంతో చలగాటమాడుతున్నారని వైయస్ షర్మిల ఆరోపించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవాలనే ఆలోచన ఏ కోశానా లేదన్నారు. రాజన్న ప్రారంభించిన పోలవరం ప్రాజెక్ట్ ఎన్ని పార్టీలుఅధికారం లోకి వచ్చినా అసంపూర్తిగా ఉందని, కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి వస్తే ప్రాజెక్టు పూర్తి చేసి చూపిస్తాను అన్నారు. పేద ప్రజలకు 40 వేల ఇళ్లను ఒక్కొక్కరికి 5లక్షల వ్యయంతో నిర్మించి ఇస్తామని, ప్రతిరైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, వృద్ధులకు 6000 పింఛన్ అందజేస్తామని, ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని, రాజన్న ఆశయాలను సాధించడానికి కాంగ్రెస్ పార్టీలోచేరానని అన్నారు. దెందులూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆలపాటి నరసింహమూర్తిని, ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య కు తమ అమూల్యమైన ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాన్ని రాజన్న కన్న కలలను సాకారం చేయటం సాధ్యపడుతుందని ప్రజలకు అభివాదం చేసి వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో దెందులూరు అభ్యర్థి ఆలపాటి నరసింహమూర్తి, ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య, ఏలూరు సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

‘ అన్నా కలెక్టర్ అన్న.. ఇక్కడ గోపన్నపాలెంలో అన్ని పర్మిషన్లు తీసుకొని బహిరంగ సభ ఏర్పాటు చేశాం. కానీ ఇక్కడ పోలీసులు సహకారం అసలు లేదు. నేను ట్రాఫిక్ లో చిక్కుకుపోయాను. అంతా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులకు ఫోన్ చేసినాఎవరూఎత్తడంలేదు.దయచేసి మీరు సహకరించం డన్నా’ అని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జిల్లా కలెక్టర్ వే. ప్రసన్న వెంకటేష్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీనికి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అవసరమైన చర్యలు వెంటనే తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్ ని క్లియర్ చేసి, షర్మిల బహిరంగ సభకు ఎటువంటి అవాంతరం జరగకుండా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు జారీ చేశారు.

నేటి నుండి ఇంటింటికి ఓటర్ స్లిప్పులు పంపిణీ

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం,మేజర్న్యూస్:పశ్చిమగోదావరి జిల్లాలో శనివారం నుండి ఇంటింటికి బిఎల్ఓల ద్వారాఓటర్లఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీకి చర్యలు తీసుకున్నట్లుజిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగంచేసుకొనితమఓటుహక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారిఆ ప్రకటనలో కోరారు.

తనపై తప్పుడు ఫిర్యాదులు చేసిన వారిపై న్యాయపోరాటం

చింతలపూడి టిడిపి అభ్యర్థి రోషన్ కుమార్

చింతలపూడి, మేజర్న్యూస్: తమపై తప్పుడు ప్రసారం చేసిన వారిపై టిడిపి ఉమ్మడి అభ్యర్థి రోషన్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లా చింతలపూడి టీడీపీ అభ్యర్థి సొంగ రోషన్ కుమార్ పై.చేసిన ఫిర్యాదుకు రిటర్నింగ్ ఆఫీసర్ వద్ద సరైన ఆధారాలు చూపించలేక పోయిన రిటైర్డ్ ఉద్యోగి ధర్మదాసు.నాపై తప్పుడు ప్రసారం చేసిన వారిపై పరువు నష్ట దావా వేస్తానని శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. తన ప్రత్యర్థి వైఎస్ఆర్సిపి అభ్యర్థి బంధువు తనపై ఫిర్యాదు చేశారని, కానీ ఆధారాలతో నిరూపించలేకపోయారని,అందువల్లనే తన నామినేషన్ రిటర్నింగ్ అధికారి ఆమోదించారని రోషన్ కుమార్ వెల్లడించారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామ కృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ ఉన్నారు.

తండ్రి గెలుపు కోసం తనయులు విస్తృత ప్రచారం

పెనుగొండ, మేజర్న్యూస్: ఆచంట అసెంబ్లీ జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థి పితాని సత్యనారాయణ విజయాన్ని ఆకాంక్షిస్తూ తనయులు పితాని భానుచందర్, పితాని వెంకట్ విస్తృత ప్రచారం చేస్తున్నారు. పెనుగొండలో భానుచందర్ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తుండగా, ఆచంట మండలం భీమలాపురంలో పితాని వెంకట్ ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన అంతమొందిం చేందుకు తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి జతకట్టాయని, ఈ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం తద్యం అని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తనయులు ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం ..జగన్ ప్రభుత్వం చేసిందేమి లేదు

ఎమ్మెల్యే ఎలిజాకు కనీసం
అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదు
పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ధ్వజం

చింతలపూడి, మేజర్ న్యూస్: చింతలపూడిలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల శుక్రవారం సాయంత్రం రోడ్డు షో నిర్వహించారు.రోడ్ షోలో అందరిని కలుస్తూ వారి నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన బహిరంగ సభ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి కుంటి పడిందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. అలాగే చింతలపూడి అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే ఎలిజా కు మీ అందరి అమూల్యమైన ఓటును వేసి ఆయనను మరోసారి గెలిపించాలని షర్మిల కోరారు.ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం వల్ల ఒరిగింది ఏమి లేదుని,నవరత్నాలలో ఏదీ పూర్తి చేయలేదని,కాంగ్రెస్ పార్టీ తో నే అభివృద్ధి, ప్రత్యేక హోదా సాధ్యంఅన్నారు.వైఎస్ఆర్ ఆశయాలు నెరవేర్చేది నేనేనని,రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలి అంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.ఎంఎల్ఏ ఎలిజా అధ్వర్యంలో జరిగిన సభలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వల్ల ప్రజలకు ఏటువంటి మేలు జరగలేదని ,గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని వైఎస్ జగన్ ప్రభుత్వం నెరవేర్చ లేదని ఆరోపించారు.బిజెపి మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తాను అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్లలో దాని ఊసే ఎత్తలేదు అని అన్నారు.టీడీపీ ,వైసీపీ లుకు ఓటేస్తే బిజెపి కు వేసినట్లే అని,ప్రజా ప్రయోజనాలను బిజెపి కి రెండు పార్టీలు తాకట్టు పెట్టాయి అని ,రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు అయినా ఇప్పటికీ ప్రత్యేక హోదా ఇవ్వలేదని అన్నారు. తాను కాంగ్రెస్ లో చేరింది రాష్ట్ర ప్రజల కోసం అని,కాంగ్రెస్ వస్తేనే హోదా వస్తుందని షర్మిల అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతు రోడ్డున పడ్డాడు అని,పంట నష్ట పోయిన వారి కోసం నాలుగు వేల కోట్ల తో పంట నష్ట నిధులు ఇస్తాను అని ఇచ్చారా అని షర్మిల అడిగారు.వైఎస్ఆర్ రైతుల ను నెత్తిన పెట్టుకుంటే జగన్ మాత్రం కాళ్ళ కింద పెట్టుకున్నారు అని అన్నారు.యువతకు ఎన్నికల ముందు రెండు లక్షల ముప్పై వేల ఉద్యోగాలు ఇస్తాం అని చెప్పి మోసం చేసారు అని,వైఎస్ఆర్ హయాంలో ఫీజ్ రియాంబర్స్ మెంట్ ఇచ్చారు అని,వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అని అన్నారు.ప్రతి సంక్రాంతికి జాబ్ క్యాలెండర్ ఇస్తాను అని చెప్పి,ఐదేళ్లు అయినా ఒక్క క్యాలెండరు కూడా విడుదల చేయలేదని,ఇప్పుడు కేవల ఓట్ల కోసం మెగా డీఎస్సీ అని చెప్పి దగా డీఎస్సీ జగన్ చేశారు అని షర్మిల అన్నారు .ఐదేళ్లు ప్రత్యేక హోదా,పోలవరం గాని,యువతకు ఉపాధి గాని చూపలేదని ఆరోపించారు .వైఎస్ఆర్ ఎల్లపుడూ ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకునే వారు అని,కానీ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్లలో ఎన్నిసార్లు ప్రజలు మధ్యకి వచ్చారు అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ నీ గెలిపిస్తే రైతు లకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తుంది అని,మహిళలు కు సంవత్సరానికి లక్ష రూపాయలు ఇస్తుంది అని,రైతులకు పెట్టుబడి లో యాభై శాతం తో కూడిన మద్దతు ధర కాంగ్రెస్ పార్టీ ఇస్తుంది అని అన్నారు.ఏ పని చేయని వ్యక్తి రాజన్న బిడ్డ ఎలా అవుతాడు అని అన్నారు.వైఎస్ఆర్ ఆశయాలు నెరవేరా లి అన్న,హోదా రావాలి అన్న కాంగ్రెస్ పార్టీ తో నే సాధ్యం అని షర్మిల అన్నారు. ఈ సభలో ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం కోసం అనుమతులు తప్పనిసరి

నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ సూచన

ఏలూరు,మేజర్న్యూస్: రాజకీయ పార్టీలు,పోటీలో నిలిచే అభ్యర్థులు ప్రకటనలు జారీ, ప్రచారం వీడియోలను జారీచేసే సమయంలో తప్పనిసరిగా జిల్లామీడియా సమన్వయ పర్యవేక్షణ కమిటి ద్వారా తప్పనిసరిగాఆమోదం పొందాలని జిల్లా కలెక్టర్, జిల్లాఎన్నికలఅధికారివె.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు.ఆయానియోజకవర్గాల నుంచిపోటీలో నిలిచేందుకు అభ్యర్థులునామినేషన్లు దాఖలు చేశారని,ఆక్రమంలో పోటీలో నిలిచే అభ్యర్థులు ప్రకటనలు జారీ, ప్రచార వీడియోలను చిత్రీకరించి వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళిని, మార్గదర్శకాలను అనుసరించి ఖచ్చితంగా ముందస్తు అనుమతి మేరకు వాటిని ప్రచారం చేసుకోవలసి ఉటుందని స్పష్టం చేశారు. వీడియో వాహనాలలో ప్రచారం చేసే విధానంలోప్రదర్శిస్తున్న వీడియో క్లిప్స్ కోసం ముందస్తు అనుమతి పొందడంతోపాటుఆయా వివరాలూ కూడా వీడియోలో చూపాల్సి ఉంటుందన్నారు. లోకల్ ఛానెల్స్, శాటిలైట్ ఛానళ్ళు తదితర విభాగాల్లో ప్రచారంకోసం అనుమతులు తప్పనిసరి అని పేర్కొన్నారు.అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహిస్తే వాటిపై ఎన్నికల‘ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద పరిగణించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ముందస్తు అనుమతి పొందకుండ వుంటే అటువంటి వారిపై ఉల్లంఘన నోటీసులని సంబంధిత రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.సామాజికమాధ్యమాల్లో, పత్రికల్లో వస్తున్న అనుకూల వార్తల నేపథ్యంలో ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు.

మంత్రి ‘కొట్టు’ వెంటే ఉంటాం

వైసిపి నేతలు గొర్రెల శ్రీను, నిమ్మల నాని, బండారు నాగు స్పష్టం

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: మంత్రి కొట్టు సత్యనారాయణ వెంటే ఉంటామని గొర్రెల శ్రీను, నిమ్మల నాని, బండారు నాగు లు స్పష్టం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వీరుగత కొంతకాలంగా పార్టీలోనే కొనసాగుతున్నప్పటికీపార్టీ కార్యక్రమాలకు, కొట్టుకు దూరంగా ఉంటూ వచ్చారు. అయితే ఇటీవల కొందరు పార్టీ పెద్దలు సయోధ్య చేశారు. దీంతో వీరు శుక్రవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం కొట్టు, ఏపీ స్టేట్ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ విజయానికి తాము కష్టపడి పని చేస్తామని చెప్పారు. నిమ్మల నాని మాట్లాడుతూ2019ఎన్నికల్లో తాడేపల్లిగూడెం నుంచి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేగా కొట్టు సత్యనారాయణ విజయానికి అహర్నిశలు కష్టపడిపనిచేసామన్నారు.ఏదోకొద్దిగా బేధాభిప్రాయాలతో కొంచెం దూరంగా ఉన్నాం తప్ప మరి ఏమి కాదన్నారు. పార్టీ ఆదేశాలు, కొట్టు తమతో మాట్లాడటంతో పునరుత్తేజంతో ఈ ఎన్నికల్లో పని చేయడానికి ముందుకు వచ్చామన్నారు. గత ఎన్నికల్లో కూడా నరసాపురం పార్లమెంటు పరిధిలో తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కొట్టు సత్యనారాయణ అత్యధిక మెజారిటీతో గెలిచారని, ఈ ఎన్నికల్లోను అదే రీతిన జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా కొట్టు సత్యనారాయణ ను గెలిపించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. గొర్రెల శ్రీనివాస్ మాట్లాడుతూ మానరాలుమళ్ళీపనిచేయడంఇవాలే మొదలుపెట్టాయన్నారు. ప్రేమ , అభిమానాలు కలిగిన పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కొట్టు తో ఒక్కసారి అనుబంధం ఏర్పడితే జీవితంలో విడిచి పెట్టలేమన్నారు. సొంతగూటికి చేరుకున్నామని పేర్కొన్నారు. సీఎం జగన్ తమను పిలిచి అధిష్టానం భుజం తట్టి పంపిందన్నారు. తామంతా ఒక గూటి మనుషులమని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో 16,700 మెజార్టీతో గెలిచిన కొట్టు సత్యనారాయణ ఈసారి 25 నుంచి 30 వేల మెజారిటీతో గెలవడం ఖాయం అని గొర్రెల శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. బండారు నాగు మాట్లాడుతూ 1994 నుంచి కొట్టు వెంటే ఉన్నామన్నారు. ఆయన మా గురువుగారు అంటూ సంభోదించారు. తామంతా పూర్తి సహకారంతో ఆయనను గెలిపిస్తామన్నారు. సైనికుల్లా పనిచేస్తామని ప్రకటించారు.

నరసాపురం అసెంబ్లీ బరిలో 12 మంది

నర్సాపురం,మేజర్న్యూస్: నర్సాపురం అసెంబ్లీ నియోజకవర్గ బరిలో పరిశీలన అనంతరం 12 మంది మిగిలారు. మొత్తం 14 మందినామినేషన్‌లు వేయగా వివిధ కారణాలతోరెండునామినేషన్లు తిరస్కరించారు. శుక్రవారంఅసెంబ్లీకి పోటీలో నిలిచిన అభ్యర్థులతో ఆర్డీవో అచ్యుత అంబరీష్ సమావేశం ఏర్పాటు చేశారు. దరఖాస్తుల లో ఉన్న లోటుపాట్లను ఆర్డీవో వివరించారు.

21వ వార్డులో మన కోసం మన నాయకర్

నర్సాపురం,మేజర్న్యూస్ : టీడీపీ,బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్, కుటుంబ సభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు, బిజెపినాయకులఆధ్వర్యంలోప్రచారం నిర్వహించారు. 21వ వార్డులో శుక్రవారం జరిగినఈ కార్యక్రమంలో జక్కం బాబ్జీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, బందెల రవీంద్రబాబు, కొల్లు పెద్దిరాజు, పులి భుజంగరావు, జానా రాంబాబు, మోకా అంజిబాబు, లంక సూరిబాబు, సుంకర టీయు నాగేశ్వరరావు, కట్టా నాగేంద్ర బాబు, గాది గంగాద్రి, గాది వెంకటేశ్వరరావు, సాయి ఉదయ భాస్కర్, గన్నాబత్తుల పండు, మల్లంపల్లి అంజి, తాడి రమేష్, ఆరేటి వేణు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

శ్రీ కార్తికేయ బ్యాంకర్స్,జ్యూయలర్స్ ప్రారంభం

నర్సాపురం, మేజర్ న్యూస్: పట్టణంలోని కోటిపల్లి వారి సెంటర్లో శ్రీ కార్తికేయ బ్యాంకర్స్ సిల్వర్ జుయలర్స్‌ను కొవ్వలి ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు నిమ్మకాయల నీలిమ దేవి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారం పై ప్రజలకు నమ్మకం కలిగితే మరింత అభివృద్ధి కావచ్చని అన్నారు. వస్తువులలో నాణ్యత లోపించకుండా ప్రజల నమ్మకాన్ని పొందగలిగితే త్వరితగతిన అభివృద్ధి సాధించవచ్చు అని ఆమె అన్నారు.ఈ సందర్భంగా నార్ని నాగేంద్ర, లక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు.కొవ్వలి ఫౌండేషన్‌కోశాధికారి జయలక్ష్మి, ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర నాయుడు, ప్రొప్రైటర్ పంజా దినేష్ కుమార్, నిమ్మకాయల బాబ్జి, కోటిపల్లి ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లుకు స్వర్ణ యుగం తెస్తా - ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు,మేజర్న్యూస్: రాష్ట్రంలో అధికారంలోకి రాబోయే కూటమి ప్రభుత్వంలో పాలకొల్లు నియోజకవర్గంకుస్వర్ణ యుగం తెస్తానని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. స్థానిక ఆయన కార్యాలయంలో శుక్రవారం టిడిపి జనసేన బిజెపి పార్టీల ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం విలేకరులతోను మాట్లాడారు. మరో 14 రోజుల్లో జరగబోయే ఎన్నికలను పార్టీల శ్రేణులు కీలకంగా తీసుకుని ప్రతి బూత్ స్థాయిలో సమిష్టిగా కష్టపడితే భారీ మెజార్టీతో గెలుపు మనదేనని ఎమ్మెల్యే రామానాయుడు ధీమా వ్యక్తం చేశారు. ప్రజా బలం, ధన బలం మధ్య పోటీ జరుగుతుందని చివరకు ప్రజాబలమే గెలుస్తుంది అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఏకపక్షంగా జగన్ విముక్తి ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఏక మాటపై ఉన్నారని, 175 స్థానాలకు గాను 160 స్థానాలు కూటమి దక్కించుకుంటుందన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో కూడాఇంటింటికిపాదయాత్రకు వెళ్తున్న సమయంలో అన్ని వర్గాల ప్రజలు టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థిగా నన్ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. 2014, 19 ఎన్నికల్లో వందల కోట్లు తో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశానని, రాబోయే కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా 10 ఏళ్ల అనుభవం, చంద్రబాబు ఇతర ముఖ్య నాయకులతో ఉన్న అనుబంధంతో వందలరెట్లునిధులుతీసుకొచ్చిరాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలుపుతాననేఆలోచనతో ప్రజలు ఉన్నారన్నారు. మరి ముఖ్యంగా రాత్రి అయినా అర్ధరాత్రి అయినా ఫోన్ చేసిన పలికే వ్యక్తి, మనకి కోవిడ్, వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు కష్టాలు వంటి పరిస్థితుల్లో అండగా నిలిచేది మన ఎమ్మెల్యేరామానాయుడు మాత్రమేననే ఏక అభిప్రాయంతోప్రజలంతా ప్రజలంతా ఉన్నారన్నారు. వైసీపీలో వలస వచ్చిన నాయకుడిని గెలిపించుకుంటే 20 ఏళ్లు అభివృద్ధిలో వెనక్కి వెళ్ళిపోవాల్సి వస్తుందని, ఆ నాయకులకు పాలకొల్లు అద్దిల్లు వంటిదని ప్రజలు అనుకుంటున్నారు అన్నారు. కూటమి అభ్యర్థిగా నా నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుంచి స్వచ్ఛందంగా వేలాదిమంది సైకిల్ పై తరలివచ్చారని, వైసీపీ నాయకుడు నామినేషన్ కు ఇతర నియోజకవర్గాల నుంచి, ప్రలోభాలతో వచ్చిన ప్రజాస్పందన కనిపించలేదు అన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ అరాచక ముఖ్యమంత్రి జగన్ ను ఇంటికి పంపించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో కూటమికి 160 సీట్లు గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి బన్నీ వాసు మాట్లాడుతూ రామానాయుడు నామినేషన్ రోజునే ఆయన గెలుపు ఖాయమని మనమంతా 40వేల మెజార్టీ నిలబెట్టేలా పనిచేయాలన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకున్న త్యాగానికి జనసైనికులు అంతా కట్టుబడి పని చేయాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ రాష్ట్ర నాయకుడు బుంగా సారధి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల తరఫున చంద్రబాబును కలిసి మద్దతుతెలిపామని, పాలకొల్లులో రామానాయుడు విజయానికి మనమంతా కృషిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జనసేన నాయకులు బోనం చినబాబు, పితాని వెంకట్, సిడగం సూరి, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, బిజెపినాయకులు అడబాల సత్యనారాయణ, జక్కంపూడి కుమార్, ఉన్నమట్ల కబర్ది, ఎర్రంశెట్టి పద్మారావు, దొంగ కుమార్, టిడిపి నాయకులు జీవి,పెచ్చెట్టిబాబు, కర్నేన గౌరు నాయుడు, మహమ్మద్ జానీ,గొట్టముక్కలనూర్యనారాయణరాజు,కోడి విజయభాస్కర్, మామిడిశెట్టి పెద్దిరాజు, దాసరిరత్నం రాజుపాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి గుడాల గోపి సతీమణి ఇంటింటా ప్రచారం

యలమంచిలి ,మేజర్న్యూస్: మండలం గంగడుపాలెం మట్లపాలెం గ్రామాలలో వైసీపీ పార్టీ పాలకొల్లు నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావుసతీమణి గుడాల మంగతాయారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు, వాటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గోపిఅన్నారు, బడుగు బలహీన వర్గాల కాలనీలో మౌలిక సదుపాయాలు, రైతులకు సాగునీరు గ్రామాల్లో త్రాగునీరు అందే విధంగా చర్యలు చేపడతానని ప్రజలకు హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు , మాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ,వినుకొండరవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకూరి కుమార దత్తాత్రేయ వర్మఛాంబర్ అధ్యక్షులు వల్లభ నరసింహ రావు జెసిఎస్కన్వీనర్ ఓదూరి భాస్కర్ రావు , గ్రామ సర్పంచ్ చల్ల లక్ష్మీ విశ్వేశ్వరరావు ,వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు , ఎంపీటీసీ కడలి సునీత నరసింహారావు గ్రామ అధ్యక్షులు కోలాటి పెద్దిరాజు రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రెటరీ కర్ర జయ సరిత,కొల్లు మాధవరావు ,నియోజకవర్గంజేసిఎస్‌బూత్ ఇంచార్జ్ ఉచుల్ల స్టాలిన్ బాబు,ఇసుకుపల్లి శ్రీధర్ వర్మ , యలమంచిలి ఎస్సీ సెల్ అధ్యక్షులు మంద హరీకుమార్ , యలమంచిలి యూత్ అధ్యక్షులు లంక చిరంజీవి బోరం చిట్టిబాబు జిల్లా మెంబర్ కోనం బుల్లి వెంకన్న, ఏఎంసి డైరెక్టర్ కళ్యాణ గంగాధర్ పోల్కొండ వెంకట, వలవల ధర్మారావు సిర్ర నాగరాజు , పిచ్చెట్టి రాంబాబు ,యూత్ అధ్యక్షులు రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకుల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే చంద్రన్న ఆశయం

: చింతమనేని ప్రభాకర్

పెదవేగి మేజర్న్యూస్ :బాబు సూపర్6 పథకాలతో ప్రతి పేద కుటుంబానికి కొండంత భరోసా అని దెందులూరు కోటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదయం పెదవేగి మండలం రామసింగవరం, కూచింపూడి, న్యాయంపల్లి గ్రామాల్లో చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు.గ్రామ గ్రామాన చింతమనేనికి ఘన ఘన స్వాగతం పలికి ఎన్నికల ప్రచారంలో పెద్ద ఎత్తున మహిళలు,కార్యకర్తలు భాగస్వామ్యం వహించారు.రామసింగవరం గ్రామంలో.పొలం పనులు చేస్తున్న రైతు కూలీలతో చింతమనేని ప్రభాకర్ ముఖా ముఖి మాట్లాడారు.తాము ఎదుర్కొంటున్న సమస్యల గూర్చి చింతమనేనికి రైతు కూలీలు వివరించారు. ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ వైసిపి పాలనలో అభివృద్ధి నిలిచి పోయిందని, పరిపాలన చేతకాని జగన్ వల్ల రాష్ట్రం సర్వ నాశనం అయిందని,దాని ఫలితంగా ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ లక్షలాది మంది పేదల కుటుంబాలు ఈరోజు రోడ్డున పడ్డాయని చింతమనేని ప్రభాకర్ అన్నారు.మీ బిడ్డలకు మెరుగైన విద్య ఉపాధి అవకాశాలు రావాలంటే టిడిపి కూటమి అధికారంలోకి రావాలని , బాబు సూపర్6 పథకాల ద్వారా పేద వర్గాల ప్రజలకు కొండంత భరోసా లభిస్తుందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును సైకిల్ గుర్తు పై వేసి గెలిపించాలని చింతమనేని ప్రభాకర్ కోరారు. ఈ కార్యక్రమంలోఆయన వెంట జనసేన నాయకురాలు ఘంటసాల వెంకటలక్ష్మి, బిజెపి నాయకులు ఉండవల్లి వెంకటరావు, రామ శృంగారం సర్పంచ్ కడపశ్రీనివాస్, తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన పరిశీలకులు శ్రీరామన్

బుట్టాయిగూడెం,మేజర్న్యూస్: పోలవరం ప్రత్యేక అబ్జర్వర్గా నియమితులైన డైరెక్టర్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ శ్రీ రామన్ ఐటిడి వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌నుశుక్రవారం పరిశీలించారు. పోలవరం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయం నకు విచ్చేసిన డైరెక్టర్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ శ్రీ రామన్‌కి రిటర్నింగ్అధికారిమల్లవరపు సూర్య తేజపుష్పగుచ్చం అందించారు. పోలవరం నియోజకవర్గంలో నమోదైన నామినేషన్ల స్క్రూట్నిని రిటర్నింగ్ ఆఫీసర్ సూర్యతేజ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్‌నుసందర్శించారు..అలాగే కొయ్యలగూడెం మండలం లోని హై స్కూల్ నందు మోడల్‌పోలింగ్ స్టేషన్ సందర్శించారు.. ఆయనతోపాటు పోలవరం నియోజకవర్గంలోని తహసిల్దార్, ఎలక్షన్ స్టాఫ్ పాల్గొన్నారు.

పితాని గెలుపు కోసం కోడలు విస్తృత ప్రచారం

పెనుగొండ,మేజర్న్యూస్:- మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆచంట కూటమి అభ్యర్థి పితాని సత్యనారాయణ గెలుపు కోసం కోడళ్ళు నాగ సాహితీ నాగ స్వాతి పోడూరులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.తెలుగుదేశంఅభ్యర్థి పితాని సత్యనారాయణ సైకిల్ గుర్తుకు, ఎంపీ అభ్యర్థి శ్రీనివాస వర్మ కమలం గుర్తుకు ఓటేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని ఓటర్లను అభ్యర్థించారు. చంద్రబాబు సూపర్ సీక్స్ పథకాలద్వారా సంక్షేమ పథకాలలో మహిళలకు అగ్ర తాంబూలంఅందించారని నాగ సాహితీ,నాగ స్వాతి అన్నారు. మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత ఆర్టీసీ ప్రయాణం,ప్రతిమహిళకు 1400 రూపాయలు నగదు, అమ్మకు వందనం ద్వారా ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి ఒక్కొక్కరికి 15000 చొప్పున బ్యాంకు ఖాతాలో జమవుతాయని అన్నారు.

నేటి వరకు 8,143 మంది రైతుల వద్ద నుండి రూ.207.31 కోట్ల రూపాయల విలువైన 1,05,638 మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలు

ఇప్పటివరకు రూ.87.68 కోట్లు జమ

జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి వెల్లడి...

ఏలూరు, మేజర్న్యూస్: జిల్లాలో ధాన్యం కొనుగోలులో ఏమైనా ఇబ్బందులు ఎదురుకొన్నచో జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంకు తెలియజేయవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. 08812-230448, 7702003584, 75695 62076,7569597910 ఫోన్ నెంబర్లకు రైతులు పిర్యాదు చేయవచ్చునన్నారు.ఏలూరు జిల్లాలో నేటి వరకు 8,143 మంది రైతుల వద్ద నుండి 207.31 కోట్ల రూపాయల విలువైన 1,05,638 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జె.సి బి. లావణ్యవేణి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం సంబధిత వివరాలు ఆమె తెలియజేస్తూ ధాన్యంకొనుగోళ్ళు ప్రక్రియ ప్రారంభించబడి ఇప్పటి వరకు 15,575 మంది రైతులకు చెందిన 1,26,274 మెట్రిక్‌టన్నుల ధాన్యంనునమోదు చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు రూ.87.68 కోట్లు జమ చేయడం జరిగిందని,మరో రూ.119.63 కోట్లు బ్యాంకు జమ చేసే ప్రక్రియలో వుందన్నారు.

1 వరకు పోస్టల్ బ్యాలెట్‌కు గడువు

ఏలూరు, మేజర్ న్యూస్:పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫారం - 12 ను ఇవ్వడానికి మే నెల ఒకటవ తేదీ వరకు సమయాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఉత్తర్వులు జారీచేసిందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

ప్రగడపల్లి పంచాయతీలో అగ్నిప్రమాదం

వరికుప్పలు, మొక్కజొన్న పంటలు దగ్ధం

భాలీ స్థాయిలో పంట నష్టం

పోలవరం,మేజర్న్యూస్ : పోలవరం మండలం ప్రగడపల్లి పంచాయతీ వింజరం వెంకటరెడ్డి గూడెం గ్రామాల మధ్యలోశుక్రవారంజరిగినఅగ్ని ప్రమాదం లో మూడున్నర ఎకరాలకు సంబంధించిన రెండు వరికుప్పలు సుమారు 40 ఎకరాల చేతికి వచ్చిన మొక్కజొన్న పంట దగ్ధమైనట్లు మండల వ్యవసాయ అధికారి కే రాంబాబు తెలిపారు. అగ్ని ప్రమాదానికి ఎండిన మొక్కజొన్న తుక్కును రైతులు తగలబెట్టడం వల్లనే మంటలు వ్యాపించి అగ్నిప్రమాదం జరిగినట్లుగా భావిస్తున్నారు. ఈ అగ్ని ప్రమాదంలో రెండు వరికుప్పలు, 40 ఎకరాల చేతికొచ్చిన మొక్కజొన్న పంటలు దగ్ధమయ్యాయని నష్టం అంచనాలు చేయవలసి ఉంటుందని తెలిపారు. సంఘటన ప్రాంతాన్ని మండల వ్యవసాయ అధికారి సిబ్బంది పరిశీలించారు. వేసవిలో అగ్నిప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఫైర్ ఆఫీసులు అందుబాటులో లేకపోవడం ఫైర్ స్టేషన్లు కొవ్వూరు నిడదవోలు జంగారెడ్డిగూడెం పట్టణాలకే పరిమితమై ఉండటం వలన అగ్ని ప్రమాదాలు జరిగిన సందర్భంలో నష్టాలు నివారించలేకపోతున్నామని పోలవరం మండల కేంద్రానికి ఫైర్ ఆఫీసు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.గతఏడాది పోలవరం మండలం కొత్త పట్టిసీమ గుటాల గ్రామాల్లో పంట పొలాలు వరికుప్పలు దగ్ధమైన సంఘటనలో సైతం ఫైర్ స్టేషన్లు అగ్ని ప్రమాద నివారణ సిబ్బంది అందుబాటులో లేకపోవడమేనని అధికారులు స్పందించి మండలంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పెంటపాడులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్

పెంటపాడు,మేజర్న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో తాడేపల్లి గూడెం పట్టణంతో బాటుపెంటపాడు గ్రామంలో ఆర్థిక, అంగ బాలంగల రెడ్డి కులస్తులుమొదటినుంచి జగన్మోహన్‌రెడ్డికి అనుకూలంగా వ్యవహరించేవారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మోజారిటీరెడ్డికులస్తులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి దూరం జరిగి కూటమి నుంచి తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి శాసనసభ్యులు పోటీ చేస్తున్న బొలిశెట్టి శ్రీనివాస్‌కు నరసాపురం పార్లమెంట్ నుంచి పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేస్తున్న భూపతిరాజు శ్రీనివాస వర్మ విజయం కోసం పనిచేస్తు ఉండటముతో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగులుతుంది. పార్టీని నమ్ముకునిఎన్నోకార్యక్రమాలు నిర్వహించామని మా సామాజిక వర్గాన్ని సమర్థించాలని ఉద్దేశంతో ఒకసారి అవకాశం ఇచ్చామని ఈసారి కూటమిని సమర్థిస్తామని జిల్లా రెడ్డి సంఘ సభ్యులు పలువురు అన్నారు.

మేడపాటి చెల్లారెడ్డి ఆధ్వర్యంలో 50 మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకులు నేతలు కూటమిని సమర్థిస్తున్నామంటూ ప్రత్యక్షంగా తెలియజేశారు.ఈకార్యక్రమంలో పెద్దఎత్తున అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు

బీసీలు ఐక్యంగా ఉండి తెలుగుదేశంను గెలిపించాలి

రవీంద్రనాథ్ ఠాగూర్

నర్సాపురం, మేజర్న్యూస్: బీసీలంతా ఐక్యంగా ఉండి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రాకపోతే తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆ పార్టీ అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీరాష్ట్ర కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన బీసీల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎన్డీఏ తరఫున పోటీలో ఉన్న అభ్యర్థులు పాల్గొన్న ఈ సమావేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ బీసీలు అందరితో సమానంగా ఉండటానికి కారణం స్వర్గీయ ఎన్టీ రామారావు అన్నారు. అప్పట్లో ఎన్టీ రామారావు బీసీలకు24%ఇచ్చారని,అనంతరం ముఖ్య మంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు 34శాతానికి పెంచగా, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 24 శాతానికి తగ్గించారు అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి బీసీలపై అరాచకాలు పెరిగాయని, మరల జగన్ అధికారంలోకి వస్తే బీసీలు రాష్ట్రం వదిలి పారిపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ దువ్వాడ రామారావు అధ్యక్షత వహించగా, ఎంపీ అభ్యర్థి భరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, జనసేన అసెంబ్లీ అభ్యర్థి వంశీ, తదితరులు మాట్లాడారు.

గ్రామాల అభివృద్ధి ఎన్డీఏ అభ్యర్థి బొలిశెట్టితోనే సాధ్యం

పార్లమెంట్ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:తాడేపల్లిగూడెం నియోజకవర్గం పట్టింపాలెం, వీరంపాలెం, బంగారు గూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ వర్మ విచ్చేసి కూటమి అభ్యర్థి బొలిశెట్టితో గ్రామాలలో ప్రచారం జోరుగా సాగించారు. శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ రోడ్ల వ్యవస్థపై, డ్రైనేజీల వ్యవస్థ పై ప్రభుత్వాన్ని కడిగి పడేశారు. అంతేకాకుండా గ్రామాల్లో నిధులు పక్క ద్రోవ పట్టించడం సంక్షేమాలు గాలికి వదిలేయడం ఈ వైసీపీ ప్రభుత్వానికి చెందిందన్నారు. ఇక కొట్టు సత్యనారాయణ ని చిల్లర కొట్టు అని ఎద్దేవ చేశారు.తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఈ చిల్లర కొట్టు గురించి తెలియని ప్రజలు లేరని ఈయన చేసే లూటీ ఎలాంటిదంటే ఇల్లు కట్టు చిల్లర కొట్టు అనే దోరణి లో ఈ ఐదు సంవత్సరాలు ముందుకు తీసుకెళ్లి వాళ్ళ ఖజానా నింపుకొని ప్రజలను నట్టేట ముంచేసారని ఎద్దేవ చేశారు. బొలిశెట్టి శ్రీనివాస్ గురించి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఓడిపోయిన ప్రజల మధ్యనే ఉంటూ కరోనా సమయంలో కొన్ని కోట్లతో సేవా కార్యక్రమాలు చేస్తూ రఘురాం కృష్ణంరాజు సహకారంతో ఎంపీ నిధులనుంచి రెండు కోట్ల రూపాయల గ్రామాల అభివృద్ధికి తోడ్పడిన వ్యక్తి మన బొలిశెట్టి అని ఆనందదాయకమన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థిగా కమలం గుర్తుకు ఓటు వేసి కూటమి ఎమ్మెల్యే అభివృద్ధిగా బొలిశెట్టి శ్రీనివాస్ గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయా గ్రామాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వలవల బాబ్జి, ఈతకోట తాతాజీ, ముళ్ళపూడి బాపిరాజు, అడపా ప్రసాద్, పరిమి రవికుమార్, తదితరులు నాయకులు వీర మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో ఐపీఎస్ శ్రీధర్

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి ఆంధ్రప్రదేశ్ జనరల్ ఎలక్షన్ పోలీస్ అబ్జర్వర్ శ్రీ శ్రీధర్ శుక్రవారం ఉదయం విచ్చేశారు. ఆయనకి ఆలయ అధికారులు ఆలయ తూర్పు గోపురం వద్ద పూర్ణకుంభ స్వాగతం పలుకుగా ప్రదక్షిణలు అనంతరం స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను అందించారు. దేవాలయ సిబ్బంది ఆయనకు స్వామివారి జ్ఞాపికను అందించారు. ఈ క్రమంలో స్థానిక స్టేషన్ ఎస్ఐ సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

నా భర్తను గెలిపించండి శారద వాణి

నర్సాపురం, మేజర్ న్యూస్ :అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా భావించి పనిచేస్తున్న నా భర్త ను గెలిపించండి అంటూ వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు భార్య శారద వాణి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక మూడవ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోకుండా ఉన్న బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, కాటన్ పార్కు తదితర సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించారు అన్నారు. మరెన్నో కీలక ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని, వాటన్నింటినీ పూర్తి చేయాలంటే ఆలోచించి ఓటు వేసి ప్రసాదరాజును గెలిపించాలని ఆమె కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ బర్రెశ్రీ వెంకటరమణ, కౌన్సిలర్ రాజశేఖర్ పలువురు పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తాడువాయిలో రోషన్ కుమార్, పుట్టా మహేష్ ప్రచారం

జంగారెడ్డిగూడెం, మేజర్న్యూస్: మండలంలోని తాడువాయి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో చింతలపూడి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి సొంగా రోషన్ కుమార్, ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఉమ్మడి నాయకులు, కార్యకర్తలతో కలిసి చంద్రబాబును మళ్ళీ సీఎంను చేద్దాం అని ప్రజలకు వివరించారు.